క్లుప్తంగా

మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత



ఆహ్వాన పత్రికను అందజేస్తున్న సభ్యులు

పటాన్‌చెరు టౌన్‌: టీబీఈఎస్‌ఎస్ (తెలంగాణ బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం) రాష్ట్ర అధ్యక్షుడు పీపీ రాథోడ్ ఆధ్వర్యంలో జనవరి 7న పటాన్‌చెరులో నిర్వహించే రాష్ట్ర బంజారా కౌన్సిల్ సమావేశానికి హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర సంఘం సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మోహన్ సింగ్ ,రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కాశీనాథ్ రాథోడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న బుచ్చిరెడ్డి తదితరులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సేవలపై శనివారం తెల్లాపూర్ లోని తెల్లాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవలను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కేలండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ స్వప్న, తెల్లాపూర్ సొసైటీ డైరెక్టర్లు గోపాల్ రెడ్డి, నవారి నాగిరెడ్డి, సునీల్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ

సంగారెడ్డి టౌన్ : సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని సంగారెడ్డి డీఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించారు. నేరాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. సీఐ శివలింగం, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ బృందం తదితరులు ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన తప్పనిసరి



మాట్లాడుతున్న ప్రవీణ్ కుమార్

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీసీసీబీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు.శనివారం నాబార్డ్‌ఆధ్వర్యంలో వెల్టూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు వాణిజ్య బ్యాంకులకు దీటుగా రుణాలను అందిస్తున్నామని తెలిపారు.ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపాదించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకవస్తుందన్నారు. భవిష్యత్‌ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు.అనంతరం బ్యాంకు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, సర్పంచ్ పబ్బతి లక్ష్మా రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రవి,సొసైటీ సిబ్బంది విజయ్ కుమార్,గ్రామ పెద్దలు రాజు,పాండు,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వృథాగా మిషన్ భగీరథ నీరు



కోహీర్(జహీరాబాద్): పైపులైను పగిలి మిషన్ భగీరథ నీరు వృథాగా పోతోంది. ఈ సంఘటన మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో శనివారం ఉదయం చోటుచేసుకొంది. గ్రామస్తులు అందించిన సమాచారం ప్రకారం పైపులైను పగిలి పెద్ద మొత్తంలో తాగునీరు వృథా కావడంతో గ్రామానికి తాగునీటి సరఫరాలో విఘాతం ఏర్పడింది. తాగునీరు కలుషితమై తాము రోగాల బారినపడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేసున్నారు. వెంటనే పైపులైనుకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచ్‌లు ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసారు. అప్పులు చేసి గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు రావడం లేదని దీంతో వడ్డీలు కట్టలేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్‌లు తెలిపారు. పలు సమస్యలను గురించి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి అధికారుల సహకారంతో పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్న సర్పంచ్‌లను ఎమ్మెల్యే అభినందించారు.

అధికారులతో సమీక్ష

క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఈఈ అంజయ్య, డీఈఈ ప్రసాద్, ఏఈలు మాధవనాయుడు, రాకేష్ తదితరులతో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న పనులు, నూతనంగా చేపట్టాల్సిన పనులను సమీక్షించారు. బిల్లులు సకాలంలో చెల్లించేలా చూడాలని సూచించారు. ఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య, అసిస్టెంట్ డీఎం ప్రవీణ్, మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండుతో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆర్టీసీపై సమీక్షించారు. ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నందున మరిన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం పెంచాలని సూచించారు. మాద్వార్‌కు చెందిన పందరి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.40వేలు మంజూరు కాగా అందుకు సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. నాగల్‌గిద్ద మండలం పూసల్‌పాడ్‌కు చెందిన లబ్ధిదారుకు కల్యాణలక్ష్మి చెక్కు అందించారు. డీసీసీబీ బ్యాంకు, టీపీటీఎఫ్ లకు సంబంధించిన 2023 సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు.

సైబర్ నేరాలపై అవగాహన



మాట్లాడుతున్న సీఐ వేణుగోపాల్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్టు వేసి మహిళల భద్రత కల్పించేందుకు షీ టీంలు కృషి చేస్తున్నాయని, అదేవిధంగా విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన తప్పనిసరిగా ఉండాలని పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులకు షీ టీం, సైబర్ నేరాలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండు, స్కూళ్ల వద్ద షీ టీం బృందాలు మఫ్టీలో తిరుగుతున్నాయని తెలిపారు. ఆకతాయిలు వెంటపడి వేధించడంతోపాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే డయల్ 100 కు లేదా నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థులు సామాజిక మధ్యమాలకు దూరంగా ఉండి బాగా చదివి తల్లిదండ్రులకు, చదువుతున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నాగరాజు ,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు



2023 ఆకారంలో విద్యార్థులు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 2023 ఆకారంలో కూర్చొని కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు బాగుండాలని కరోనా లాంటి వైరస్‌లు రావద్దని విద్యార్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హద్నూర్‌లో గల నవభారత్ పాఠశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయులు సురేష్‌కుమార్, శివకుమార్, ప్రణీత్ పాల్, జయశ్రీ, స్నేహలత, మాధురి, శ్రీవాణి, అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి):కార్మికుల సంక్షేమానికి కృషి నిరంతరం అందుబాటులో ఉంటూ కృషి చేస్తామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.శనివారం మండల పరిధిలోని అంకేనపల్లి గ్రామ శివారులో గల ఎంఆర్‌ఎఫ్ పరిశ్రమ వద్ద బహుజన కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు.అయన మాట్లాడుతూ బహుజనుల రాజ్యం ,కార్మికుల అభివృద్ధి,సంక్షేమం బీఎస్పీ తోనే సాధ్యమన్నారు. బహుజన రాజ్యస్థాపనకు కృషి చేస్తున్న బీఎస్పీ కి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సూచించారు. కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..

జోగిపేట(అందోల్): ఆంగ్ల సంవత్సరం 2022 ముగింపు పురస్కరించుకోని జోగిపేట సాయి కృష్ణవేణి హైస్కూల్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినీవిద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ వారి అనుభవాలను వెల్లడించారు. ఉన్నత పాఠశాల ఆర్జెడి గా నివేదిత, డీఈఓగా సాయి వంశీ, ఉప జిల్లా విద్యాధికారిగా సదాఫ్ సుల్తానా, ఎంఈఓగా రోషన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులుగా అఖిరానంద్, ఉప ప్రధానోపాధ్యాయులుగా ప్రణవ చరణ్, డైరెక్టర్ గా నరేశ్ , మరికొంత మంది ఉపాధ్యాయులు గా, పీఈటీలు గా, వ్యాయామ ఉపాధ్యాయులు గా వ్యవహరించారు. ఎంఈఓ బండి కృష్ణ హాజరై విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్లు యస్. నాగరాజు, వెంకటేశం బహుమతులను ప్రధానం చేశారు.

ఘనంగా క్రిస్మస్ ప్రేమవిందు



కేక్ కట్ చేస్తున్న సీఐ, ఎస్ఐ, నాయకులు, ప్రజా ప్రతినిధులు

న్యాల్‌కల్(జహీరాబాద్):మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామ శివారులో శుక్రవారం రాత్రి క్రిస్మస్ ప్రేమవిందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మెటల్‌కుంట సర్పంచ్ పీటర్ రాజు అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అర్ధరాత్రి వరకు కొనసాగిన కార్యక్రమానికి జహీరాబాద్ రూరల్ సీఐ వెంకటేశం, హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోధనలు అందరికి అనుసరణీయమని ప్రభు చూపిన మార్గంలో నడుచుకోవాలన్నారు. రేవ.కె.భాస్కర్, బ్రదర్ అర్.ప్రభాకర్ పాల్ దైవ సందేశం ఇచ్చారు. అనంతరం కేక్‌కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు బాబీ ఇజ్రాయిల్, పెంటారెడ్డి, నర్సింహారెడ్డి, బాస్కర్, అంజమ్మ, రవికుమార్, రత్నం, మల్‌రెడ్డి, ఆమేర్, మైపాల్, చంద్రన్న, కుత్బోద్దీన్, సర్పప్పతో పాటు పాస్టర్లు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి నందీశ్వర్ కృషి అభినందనీయం



నందీశ్వర్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న బండి సంజయ్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి నందీశ్వర్ చేస్తున్న చేస్తున్న కృషి అభినందనీయమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్‌ను అభినందించారు. శుక్రవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని ఆయన గృహానికి బండి సంజయ్ వచ్చి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వివిధ చోట్ల నుంచి తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన నాయకులు,కార్యకర్తలకు అభిమానులకు నందీశ్వర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

టీఎన్జీవోస్ అధ్యక్షుడిగా నవాజ్ అలీ

సదాశివపేట (సంగారెడ్డి): పాత తాలూకా టీఎన్జీవోఎస్ అధ్యక్షుడిగా ఎండీ నవాజ్ అలీ, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం సదాశివపేట పట్టణంలో టీఎన్జీవో సమావేశం నిర్వహించారు. అనంతరం తాలూకా నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యదర్శిగా టి.సంపత్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎండీ ముజహిద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గా మతీన్ ఆమెర్, కోశాధికారిగా నాగలింగం, పబ్లిక్ కార్యదర్శిగా రమేశ్ సంయుక్త కార్యదర్శి శైలజ, ఈసీ మెంబర్‌గా బి. సువర్ణ, చంద్రప్రకాష్ ఎన్నుకున్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని ఇస్నాపూర్‌లోని మైనార్టీ వెల్ఫేర్ స్కూల్‌లో సురభి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను బీజేపీ రాష్ట్ర మహిళా మాజీ ప్రధాన కార్యదర్శి గోదావరి అంజి రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఇస్నాపూర్ సర్పంచ్ బాలమణి, ఉపసర్పంచ్ శోభ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆర్థిక సాయం**

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదలకి చెందిన మల్లేశ్ మృతి చెందటంలో బీఆర్‌ఎస్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి రూ. 10వేల ఆర్థిక సాయాన్ని శనివారం ప్రకటించారు. సర్పంచ్ నర్సింహారెడ్డి నాయకులు హుస్సేన్ తదితరులు మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించారు.

◆ **ప్రత్యేక పూజలు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్ శివారులో గల వెంకటాచల దివ్య క్షేత్రంలో శనివారం అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చిల్వేరి వెంకటేశం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

◆ **కేలండర్ ఆవిష్కరణ**

నారాయణఖేడ్: నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులోని న్యాయవాదుల ఛాంబర్‌లో శనివారం ఉమ్మడి మెదక్‌జిల్లా న్యాయవాదుల మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్‌కు సంబంధించిన 2023 కేలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు భోజిరెడ్డి, మారుతిరెడ్డి, చంద్రశేఖర్‌రావు, నర్సింహ్మారావు, చంద్రకాంత్‌పాటిల్ పాల్గొన్నారు. తోటి న్యాయవాదులకు పంపిణీ చేశారు.

మునిపల్లి(అందోల్):పీఆర్‌టీయూ కేలండర్‌ను ఎంపీపీ శైలజ, జెడ్పీటీసీ మీనాక్షి ఆవిష్కరించారు. శనివారం మండలంలోని కంకోల్ జెడ్పీహెచ్‌ఎస్ వారు కేలండర్‌ను ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చంద్రమౌళి, సంగమేశ్వర్, దేవదానం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **కార్యవర్గం ఎన్నిక**

సదాశివపేట (సంగారెడ్డి): సదాశివపేట మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం పట్టణ నూతన అధ్యక్షుడిగా ఎం సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా నీరజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

◆ **బట్టర్‌ఫ్లై లైట్లకోసం వినతి**

నారాయణఖేడ్: పట్టణంలోని అంబేడ్కర్‌చౌక్‌లో బట్టర్‌ఫ్లై వీధిలైట్లను ఏర్పాటు చేయాలని కోరుతూ నారాయణఖేడ్ డివిజన్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్.సంతోష్‌కుమార్, అంబేడ్కర్ పూలే సేవాసంఘం అధ్యక్షుడు నర్సింగ్ కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ రుబీనానజీబ్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు అభిషేక్ షెట్కార్, మూఢ రామకృష్ణ, విఠల్ పాల్గొన్నారు.

◆ **భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దు**

జహీరాబాద్ టౌన్: దేవుళ్లను కించపరుస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికి లేదని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిద్దురావణ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేశ్ హిందూ దేవుళ్లపై చేసిన వాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నరేశ్‌కు, బీఎస్పీకి ఎలాంటి సంబంధంలేదన్నారు. ఆయన పార్టీలో లేరని చెప్పారు. నాయకులు బాబురావు, జుబేర్, వినోద్ నాయక్, చిరంజీవి, మోహన్, యాదగిరి,ప్రశాంత్, నవీన్‌లు పాల్గొన్నారు.

◆ **ఎస్‌ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు**


జోగిపేట(అందోల్):ఎస్‌ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ జోగిపేట్ మండల్ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేశ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యారంగ సమస్యలు పరిష్కారమయ్యేలా సమర శీల పోరాటాలకు విద్యార్థులు సిద్ధమవ్వాలని పిలుపు నిచ్చారు. ఎస్‌ఎఫ్ఐ మండల కార్యదర్శి రేణు కుమార్, నాయకులు, నాని, యాకోబ్,శ్రీకాంత్, అరవింద్, సురేష్, శివ కుమార్,మనోజ్, కిశోర్, రాజ్, మానస, పూజిత, రాజేశ్వరి, నందిని పాల్గొన్నారు.

◆ **వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు**

నారాయణఖేడ్: మండలంలోని హన్మంత్‌రావుపేట్‌లోని చారిత్రాత్మక వెంకటేశ్వర దేవస్థానం ఆవరణలో జనవరి 2న నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశి కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అనంతయ్య శనివారం తెలిపారు. ప్రతీ సంవత్సరం వైకుంఠ ఏకాదశి రోజున అనేక గ్రామాల నుంచి ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు వస్తుంటారన్నారు.

ముక్కోటికి వెంకటాచలం ముస్తాబు

- రేపు ముక్కోటి ఏకాదశి
- ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి



ఆలయంలో కొలువైన వెంకటేశ్వరుడు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో గల వెంకటాచల దివ్యక్షేత్రం ముక్కోటి ఏకాదశి వైదిక పర్వాలకు ముస్తాబైంది.ముక్కోటి(వైకుంఠ) ఏకాదశి పర్వదినం రోజున వేంకటేశ్వరుని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకొనే పండుగల్లో వైకుంఠ ఏకాదశిని ప్రముఖంగా పేర్కొన వచ్చు. ముక్కోటి ఏకాదశి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవార్లు భజన కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ చిల్వేరి వెంకటేశం సాక్షికి తెలిపారు. సోమవారం ఉదయం నాలుగు గంటలకు స్వామి వారికీ అభిషేకం, ఐదు గంటలకు ఉత్తర వైకుంఠ ద్వారా ఆరాధన పల్లకి సేవ నిర్వహించనున్నారు.అనంతరం ఆలయంలో ఉత్తర ముఖద్వారం చెంత అలంకార సేవలో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలిరానున్నారు. ఈమేరకు దేవస్థాన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

బీజేపీని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా.. ప్రశ్నిస్తే కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తూ ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారిన బీజేపీని ప్రజలు తరిమి తరిమి కొట్టే రోజులు త్వరలోనే రానున్నాయని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న సీఎం కేసీఆర్‌ను గద్దె దించుతామంటూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం, బీజేపీ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. వాపును చూసి బలుపు అనుకుంటున్నారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ రెండవసారి ప్రధాని అయ్యాక దేశంలోనే మొట్టమొదటిసారిగా పార్లమెంటు సభ్యుల నియోజకవర్గ అభివృద్ధి నిధులను రద్దు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను భారతదేశ వ్యాప్తంగా అమలు చేయాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ భారత రాష్ట్ర సమితిని ప్రారంభించారన్నారు. త్వరలో కేంద్రంలో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించనుందన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న వారికి కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 17 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఉపాధ్యాయ సంఘం డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శరత్

సంగారెడ్డి టౌన్ : విద్యారంగ, ఉపాధ్యాయ, విద్యార్థుల సేవలందించడంలో ఎస్‌టీయూటీఎస్ ఉపాధ్యాయ సంఘం ముందు వరుసలో ఉండడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ శరత్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ సంఘం డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సయ్యిద్ సాబెర్ అలి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమేశ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాథోడ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్, నమస్తే ఉపాధ్యాయ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, ఎన్‌కే షా అలీ, కయ్యుం, విజయ్ కుమార్, గోపాల్, సమి, సమద్, హఫీజ్ సాబ్ , శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, అంజద్ అలి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహా పడిపూజ



నారాయణఖేడ్: పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, స్వాములు

నారాయణఖేడ్: పట్టణంలోమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, సామాజిక కార్యకర్త విజయ్ బుజ్జి ఆధ్వర్యంలో శనివారం శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విజయ్‌బుజ్జి, గురుస్వాములు నర్సింహులు, సంగప్ప, శివానంద్, మధు, పాండు, అభిషేక్ షెట్కార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శబరికి తరలిన స్వాములు

పటాన్‌చెరు టౌన్: నలభై ఒక్క రోజుల పాటు కఠిన నియమాలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసిన కన్నె స్వామి నీలం మధు ముదిరాజ్ తన తోటి అయ్యప్ప స్వాముల తో కలిసి శబరి యాత్రకు బయల్దేరారు. ఈ సందర్భంగా మండల దీక్షకు చివరి రోజు తన మిత్రుడు సుమన్ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకలలో మధు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో మహా పడిపూజ ప్రారంభమైంది. అనంతరం అయ్యప్ప స్వామికి పంచవింశతి కలశ స్థాపన చేసి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం కన్నె స్వామి నీలం మధు ముదిరాజ్ తో పాటు 19 మంది అయ్యప్ప స్వాములు గురు స్వామి సంజీవ్, సురేశ్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ఇష్టమైన ఇరుముళ్లను కట్టుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, గ్రామ పెద్దలు, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు,ాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



రాంకీ సిబ్బందికి ప్రశంసాపత్రం అందిస్తున్న కార్పొరేటర్ సింధు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రతి ఒక్కరు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భారతీ నగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. శనివారం రాంకీ సిబ్బందికి ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ సమీపంలో తన సొంత నిధులు, రాంకీ సంస్థ సిబ్బంది సహకారంతో రోడ్డుపై ఉన్న చెత్తను తొలగించామన్నారు. కొంతమంది రోడ్ల పక్కన చెత్త వేస్తున్నారని అది సరైనది కాదు అని తెలిపారు. ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు చెత్తని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మ్యాక్ సొసైటీ కాలనీ అధ్యక్షుడు పాపయ్య, కాలనీవాసులు ప్రభాకర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

‘బైరీ నరేశ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి’



జిన్నారం: నిరసన వ్యక్తం చేస్తున్న స్వాములు

వట్‌పల్లి(అందోల్):అయ్యప్ప స్వామిపై అసభ్యకరంగా హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన బైరీ నరేశ్‌పై పీడీయాక్ట్ కేసు నమోదు చేయాలని భజరంగదళ్ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం వట్‌పల్లి చౌరస్తాలో దీన్ని నిరసిస్తూ ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో శాఖ మండల అధ్యక్షుడు అరవింద్, బీజేపీ ఓబీసీ మోర్చ నాయకులు చంద్రశేఖర్, అనిల్, ఈశ్వరప్ప, బీరప్ప, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్):హిందూ మనోభావాలను కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేశ్‌ను పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన ఝరాసంగం లో ప్రధాన రహదారి గుండా బైరి నరేష్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డికు వినతి పత్రం అందజేశారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

రాయికోడ్(అందోల్): మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై హిందూ సంఘాల నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం నరేశ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎస్ఐ ఏడుకొండలుకు ఫిర్యాదు అందజేశారు. రవికుమార్, విశ్వనాథ్, రాజు, మైపాల్‌రెడ్డి, నాగరాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు):అయ్యప్పస్వామితో పాటు హిందూ దేవతలను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బైరి నరేశ్‌ను దేశం నుంచి వెలివేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిన్నారం మండల అయ్యప్ప స్వాములు డిమాండ్ చేశారు. నరేశ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిన్నారం మండలంలోని గడ్డపోతారం గ్రామంలో శనివారం అయ్యప్పస్వాములు నిరసన చేపట్టారు.

న్యాల్‌కల్(జహీరాబాద్):అయ్యప్ప స్వామి, హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేశ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హిందూ సంస్థలు ఆందోళన నిర్వహించారు. అనంతరం హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్‌కుఫిర్యాదు చేశారు. వీహెచ్‌పీ భజరంగదళ్ నాయకులు పాల్గొన్నారు.

సదాశివపేట (సంగారెడ్డి): పట్టణ అయ్యప్ప సన్నిదానం సభ్యులు, హిందూ సంఘాల, బీజేపీ నాయకులు పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ నాయకుడు శివరాజ్ పాటిల్, అయ్యప్ప స్వాములు సుధాకర్ గౌడ్, కృష్ణమనాయుడు, పిల్లోడి సతీష్, గోనే శంకర్ లు మాట్లాడుతూ బైరి నరేశ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.